

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , బుధవారం 25-02-2026 సంపుటి :02 సంచిక : 138 పేజీలు :04 వెల : 3.00


## రాహుల్ ప్రధాని అయితేనే

# సామాజిక రుగ్మతల నిర్మూలన



వికారాబాద్, ఫిబ్రవరి 23 : రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశంలోని సామాజిక రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధాన మంత్రిగా చేసే వరకూ రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పని చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా డీసీసీ అధ్యక్షులు కృషి చేయాలన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో జరుగుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరానికి సోమవారం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా "కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలి" అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష ఎక్కడ ఎదురైతే అక్కడ రాహుల్‌గాంధీ ప్రత్యక్షమవుతారన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వేముల రోహిత్ కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే.. రాహుల్‌గాంధీ నేరుగా వర్సిటీకి చేరుకుని విద్యార్థులతో చర్చించి పోరాటం చేశారని చెప్పారు. దేశంలో విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని భట్టి విక్రమార్క ఆరోపించారు. స్వాతంత్ర్యం ముందు నుంచి దేశంలోని సామాజిక రుగ్మతల నిర్మూలన కోసం ఉద్యమిస్తున్న కాంగట?ప్రను దేశంలో లేకుండా చేసేందుకు కాంగ్రెస్ ముక్త్ భారత్ చేస్తామని, రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ అంటోందని అన్నారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవమని, తానూ కుల వివక్ష ఎదుర్కొన్నానని చెప్పారు. సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు.



# నోరు జారిన నితీశ్

పాట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ టంగ్ స్లిప్ అయ్యారు. ప్రభుత్వం 'తుపాకులు, బుల్లెట్ల' సాయంతో పాలిస్తోందంటూ విపక్ష ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మంగళవారంనాడు నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో నితీశ్ సహనం కోల్పోయారు. నిరసనలకు దిగిన విపక్ష ఎమ్మెల్యేలను మందలించేందుకు ఎన్డీయే ఇటీవల సాధించిన మెజారిటీని ప్రస్తావించారు. 3

# దేశాన్ని అమ్మేశారు



భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు.భోపాల్: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 3

## మార్చి 16 నుంచి అసెంబ్లీ

# 20న బడ్జెట్

హెచ్‌ఎండీఏ పరిధిలోకి కొత్తగా నాలుగు గ్రామాలు
జీహెచ్‌ఎంసీ పరిధిలో రోడ్ల నిర్వహణకు 3145 కోట్లు
మంజీరా నీటి సరఫరా పథకానికి రూ.722 కోట్లు
కోర్ అర్బన్‌లో ప్రకటనల పాలసీకి ఆమోదం
కోహెడలో పండ్ల మార్కెట్‌కు 223 ఎకరాలు
ప్రభుత్వ కార్యాలయాలు, సహకార బ్యాంకులు, టీజీవో, రాజకీయ పార్టీల కార్యాలయాలకు భూ కేటాయింపులు
ఇంజనీరింగ్ కాలేజీలు, దేవాలయాలు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు కూడా..
డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా టీవీవీపీ మార్పు



2

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



## తెలంగాణ విద్యార్థులను నైపుణ్యతలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్తాం




**మంత్రి వివేక్ వెంకట స్వామి**
**ఇండియా స్కిల్స్ 2025-26 రిజనల్ కాంపిటిషన్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం**
**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వివేక్ వెంకట స్వామి**

రంగారెడ్డి జిల్లా నందిగామ కన్హా శాంతి వనం లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఇండియా స్కిల్ రిజనల్ కాంపిటిషన్ 2025-26 నేడు ముగింపు కు చేరుకుంది.ఈ ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిధిగా మంత్రి గడ్డం వేవేక్ వెంకట స్వామి హాజరయ్యారు.ఈ కాంపిటిషన్ లో సౌత్ ఇండియా లోని 5 రాష్ట్రాలు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్ణాటక,కేరళ, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు పూదుచేరి,లక్ష ద్వీప్ లకు చెందిన 300 మందికి పైగా పాల్గొన్నారు.కాంపిటిషన్ లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు నగదు ప్రోత్సాహం అందజేశారు. గెలుపొందిన విద్యార్థులను త్వరలో జరగబోయే అంతర్జాతీయ కాంపిటిషన్లకు పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు..ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ.... యువత విద్యతో పాటు ఎదో ఒక కొత్త రంగం లో నైపుణ్యం పెంపోందించుకోవాలన్నారు. యూనియన్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఒక మంచి కాంపిటిషన్ ఏర్పటు చేశారన్నారు.రాబోయే తెలంగాణలోని యువతను నైపుణ్యం నేర్పించి అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు.120 నూతన అడ్వాన్స్ స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సెంటర్ల ద్వారా నూతనంగా ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన యువత సిద్ధంగా ఉంటుందన్నారు.

## కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళం

మార్పే ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం మంగళవారం(ఫిబ్రవరి 24,2026) ఆమోదంతెలిపింది.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కొత్త పీఎంవో భవనం'సేవా తీర్థ'లో జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ మార్పుకు సంబంధించిన ప్రధానాంశాలు ఇక్కడ ఉన్నాయి.బిఅధికారిక ప్రకటన:కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు.రాష్ట్ర తీర్మానం:కేరళ అసెంబ్లీ ఇప్పటికే జూన్ 24,2024న రాష్ట్రం పేరును'కేరళం'గా మార్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది.రాజ్యాంగ సవరణ:భారత రాజ్యాంగంలోని 1వ షెడ్యూల్‌లో 'కేరళ'అని ఉన్న పేరును,ఆర్టికల్ 3 కింద'కేరళం'గా మారుస్తూ సవరణ చేయనున్నారు.అలాగే 8వ షెడ్యూల్‌లోని అన్ని భాషల్లోనూ ఈ పేరు మార్పు అమలవుతుంది.
కారణం:మలయాళంలో రాష్ట్రాన్ని'కేరళం'అని పిలుస్తారని,భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు సమయం నుండే'ఐక్య కేరళం'అనే ఆకాంక్ష ఉందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు.బినేపథ్యం:2023లో కేరళ ప్రభుత్వం పంపిన మొదటి తీర్మానంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొన్ని సాంకేతిక మార్పులను సూచించడంతో 2024లో రెండోసారి సవరించిన తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది.

## దేశాన్ని అమ్మేశారు-మళ్లీ రాహుల్ నోట అదే మాట

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు.భోపాల్: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు.'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణే గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించకుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.ఇదే నా సవాల్అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు



నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

## మా బలం 2002-నోరు జారిన నితీశ్

పాట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ టంగ్ స్లిప్ అయ్యారు. ప్రభుత్వం 'తుపాకులు, బుల్లెట్ల' సాయంతో పాలిస్తోందంటూ విపక్ష ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మంగళవారంనాడు నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో నితీశ్ సహనం కోల్పోయారు. నిరసనలకు దిగిన విపక్ష ఎమ్మెల్యేలను మందలించేందుకు ఎన్డీయే ఇటీవల సాధించిన మెజారిటీని ప్రస్తావించారు. 'మా బలం 2002' అని నితీశ్ చెప్పడంతో అటు విపక్ష ఎమ్మెల్యేలతో పాటు జేడీయూ ఎమ్మెల్యేలు మెదట షాక్ అయ్యారు. ఆ వెంటనే నవ్వులు చిందించడంతో సభాప్రాగణం అహ్లాదంగా మారిపోయింది. ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమి 202 సీట్లు గెలుచుకుంది.తొలుత అసెంబ్లీ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే ఆర్జేడీ ఎమ్మెల్యే కుమార్ సర్వజీత్ మాట్లాడుతూ, సోమవారంనాడు పాట్నాలో వేతనాల పెంపుకోసం చౌకీదార్లు జరిపిన ప్రదర్శనపై పోలీసులు లాఠీచార్జి జరపడాన్ని తప్పుపట్టారు. వేతనం పెంపుకోరుతున్న వారు హోం శాఖకు చెందిన వారేనని గుర్తుచేశారు. పలువురు ఎమ్మెల్యేలు సైతం ఆయన వాదనను బలపరుస్తూ, తుపాకీలు, బుల్లెట్లతో పాలన సాగించాలనుకుంటే ఊరుకోమంటూ నినాదాలు చేశారు. విపక్షాల దాడిని వెంటనే నితీశ్ కుమార్ తిప్పికొట్టారు. అనవసరంగా మాట్లాడవద్దని, తాము 2002 మంది ఉన్నామని, అటువైపు ఎందరు మళ్లీ సభలోకి అడుగుపెట్టలేదో గుర్తుంచుకోవాలని విసుర్లు విసిరారు. అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఆర్జేడీ కేవలం 25 సీట్లకే పరిమితం కావడాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు



చేశారు. ఈ క్రమంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి జోక్యం చేసుకుంటూ, చౌకీదార్ అసోసియేషన్ల ప్రతినిధులను పిలిచి వారి డిమాండ్లను పరిశీలిస్తామని, తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో సభ సద్దుమణిగింది.గతంలోనూ..కాగా, నితీశ్ కుమార్ గతంలోనూ నోరు జారిన సందర్భాలు ఉన్నాయి. ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షిస్తున్నానంటూ నోరుజారారు. అయితే ఆ తర్వాత దాన్ని సవరించుకున్నారు. అంతకుముందు తన డిప్యూటీగా పనిచేసిన తేజస్వి యాదవ్‌ను పొరపాటును ముఖ్యమంత్రి అని సంబోదించారు. ఒకసారి శాసనమండలిలో మాజీ సీఎం రబ్రీదేవిని ఉద్దేశించి 'యే లడ్కీ' అని సంబంధించడం కూడా అప్పట్లో చర్చనీయాంశమైంది.

## కొమ్మెర జాతర సంఘటన దురదృష్టకరం



**భాద్యులపై చర్యలు తీసుకోవాలి**
**ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా ఉపాద్యాక్షుడు కొల్లూరి రవికుమార్**
**తెలంగాణ జీవగడ్డ, మంచిర్యాల**

నాగార్ కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లన్న జాతరలో రెడ్డి కులానికి చెందిన గ్రామ సర్పంచ్,ఆలయ కమిటీ సభ్యులు జాతరలో ఆలయ ప్రవేశం లేదని నిరుపేద రజక కులానికి చెందిన దంపతులను విచక్షణ రహితంగా కొట్టి రెండు నెలల పసి బిడ్డమరణానికి కారణమైన ఘటన తీవ్రంగా మనసు కలిచివేసిందని అల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి రవికుమార్ ఒక ప్రకటలో ఖండించారు. కుల అహంకారంతో బీసీ బిడ్డలపైన దాడి చేసిన వారిని మర్డర్ కేసు పెట్టి అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈమధ్య బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనారిటీలపై జరుగుతున్న దాడులను చూస్తే సమాజంలో మానవత్వం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారరు.నిందితులని ఇప్పటికి అరెస్ట్ చేయపోవడం బాధాకరమని,అన్ని రాజకీయ పార్టీలు కుల,మతాలకు అతీతంగా భాదిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

# మార్చి 16 నుంచి అసెంబ్లీ...20న బడ్జెట్

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24
శాసనసభ బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే నెల 20న 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలోకి నాలుగు గ్రామాలు.. కోర్ అర్బన్‌లో ప్రకటన పాలసీకి ఆమోదం. నియోపోలిస్ ప్రాంతంలో తాగునీటి మౌలిక వసతుల కల్పన.. హైదరాబాద్ మహానగరంలో రహదారుల నిర్వహణకు రూ.3145 కోట్ల నిధుల కేటాయింపు. పండ్ల మార్కెట్లకు, ఇంజనీరింగ్ కళాశాలల నిర్మాణానికి, దేవాలయాలకు, రాజకీయ పార్టీల కార్యాలయాలకు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు భూములు కేటాయిపు. ఇలాంటి పలు కీలక నిర్ణయాలను రాష్ట్ర మంత్రివర్గం సోమవారం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో సమావేశమైన మంత్రివర్గం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి కీలక అంశాలకు ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశం అనంతరం ఈ వివరాలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి మీడియాకు వెల్లడించారు.22 శాతం తగ్గింపు ధరకు మెట్రో స్వాధీనం.. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, ప్రస్తుతం ఉన్న 69 కిలోమీటర్ల మెట్రో వ్యవస్థను ఎల్అండ్‌టీ సంస్థ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. వెంటనే అందుకు అవసరమైన చర్యలు ప్రారంభించేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ స్వాధీనం, సాధ్యాసాధ్యాలపై ఇప్పటికే ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది. అవసరమైతే రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చించాలని నిర్ణయించింది. స్వాధీనానికి సంబంధించి రుణభారం సహా మొత్తం రూ.15 వేల కోట్లను ప్రభుత్వం ఎల్అండ్‌టీకి చెల్లించి ఫేజ్-1 ప్రాజెక్టు స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొంటూ సబ్ కమిటీ తమ నివేదికను క్యాబినెట్ ముందుంచిందని మంత్రి పేర్కొన్నారు. స్వాధీనం ప్రక్రియ అంతా మార్చి-1లోపు పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం మెట్రో ఆస్తుల విలువ దాదాపు రూ.19 వేల కోట్ల నుంచి రూ.22 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశామని, దాదాపు 22 శాతం తగ్గింపు ధరకు ప్రభుత్వం మెట్రో ఫేజ్-1 ను సొంతం చేసుకుంటుందని తెలిపారు. ఇక మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులను వేగంగా ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టనున్న రెండోవిడత విస్తరణకు మొత్తం మెట్రో నెట్‌వర్క్ ఒకే సంస్థ ఆధ్వర్యంలో ఉండాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మెట్రో ఫేజ్-1 నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ మెట్రో ఫేజ్-2 విస్తరణ చేపట్టేందుకు విముఖత ప్రదర్శించింది. మెట్రో ఫేజ్-2లో భాగంగా 5 కొత్త కారిడార్లలో 76.4 కిలోమీటర్లు, ఫేజ్-2లో 3 కారిడార్లలో 86.1 కి.మీ.ల మెట్రో విస్తరణ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపించింది. తాజాగా క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంతో మెట్రో విస్తరణ వేగవంతం కానుంది.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం..
క్యూర్ ఏరియాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద నిర్మించిన షాపులను వేలం వేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రాంతాల్లోనూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులు రాబట్టుకోవడానికి ప్రయత్నించాలని చర్చించింది. దీంతోపాటు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 300 మెగావాట్ల విద్యుత్తు వినియోగించే డేటా సెంటర్లకు రెన్యువబుల్ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే హడ్కో నుంచి తీసుకున్న రూ.5వేల కోట్ల రుణం తీసుకోవాలన్న ప్రతిపాదననూ ఆమోదించింది. ఇక కరీంనగర్ జిల్లా మహదేవ్‌పూర్ మండలం కన్నెపల్లి గ్రామ సమీపంలోని గోదావరి నుంచి 4.5 టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు ఉద్దేశించిన ముక్తేశ్వర ఎత్తిపోతల పథకానికి మొత్తం రూ.1657 కోట్లు ఖర్చవుతాయన్న అంచనాలను ఆమోదించింది. ఇందులో ఈపీసీ కింద 1251 కోట్ల పనులకు కొత్తగా టెండర్లు పిలవాలని నిర్ణయించింది.

క్యాబినెట్ ఆమోదించిన నిర్ణయాలు..
అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కొహెడ గ్రామంలో ప్రపంచస్థాయి పండ్ల మార్కెట్ నిర్మాణం కోసం 223 ఎకరాల భూమి కేటాయింపు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం కోసం సర్వే నంబరు 840లో 3.12 ఎకరాలు కేటాయింపు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వరంగల్ జిల్లా సహకార బ్యాంకు, ఘనపూర్ బ్రాంచ్ నిర్మాణం కోసం ఘనపూర్ గ్రామం సర్వే నంబరు 750/1లో 413 గజాల స్థలం కేటాయింపు.

భూపాలపల్లి బ్రాంచ్ నిర్మాణం కోసం కొంపల్లి గ్రామం, సర్వే నంబరు 170లో 500 గజాల కేటాయింపు.

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు జీవో నంబరు 167 ప్రకారం భూ కేటాయింపులకు క్యాబినెట్ పచ్చజెండా ఊపింది.

కోకాపేటలో మెట్రో వాటర్ వర్క్స్ విభాగం చేపట్టే మౌలిక వసతుల నిర్మాణాలకు భూ బదలాయింపు.

సైదాబాద్ మండలం గడ్డి అన్నారంలో టీజీవో కార్యాలయ నిర్మాణం కోసం 600 గజాల సలం కేటాయింపు.

విశాఖ ఇండస్ట్రీస్‌కు నల్లగొండ జిల్లా కుక్కడం గ్రామంలో 1.36 ఎకరాల స్థలం కేటాయింపు.

మెదక్ జిల్లా శెట్టిపల్లి కలాన్‌లో ఎల్దుర్తి వ్యవసాయ సహకార సంఘం తరపున రైస్‌మిల్లు, గోదాము నిర్మాణం కోసం 5 ఎకరాల కేటాయింపు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో కోల్పోతున్న రక్షణ భూములు 42 ఎకరాలకు ప్రత్యామ్నాయంగా కాప్రా మండలం జవహర్‌నగర్‌లో 153 ఎకరాల కేటాయింపు.

శంషాబాద్ మండలంలో టీజీఐఐసీకి, భూముల కోల్పోయిన నిర్వాసితుల కోసం భూముల కేటాయింపు.

మహబూబాబాద్‌లో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం కోసం 70 ఎకరాల కేటాయింపు.

ఖమ్మం జిల్లా దామసాలపురం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించే వేంకటేశ్వర స్వామి ఆలయం కోసం 20 ఎకరాలు.నల్లగొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, భద్రాది కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లో 21 సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణం కోసం అవసరమైన భూముల కేటాయింపు.

రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో పురపాలక శాఖ, పర్యాటక శాఖ, హోంశాఖలకు కేటాయించిన భూములను మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు బదలాయింపు.

శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం కోసం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో 36 ఎకరాల కేటాయింపు.

శామీర్‌పేట మండలం, తూముకుంటలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కోసం 8 ఎకరాలు.

ఎన్‌హెచ్ కార్యాలయం నిర్మాణం కోసం ఖైరతాబాద్‌లో ఎకరం, హెచ్ఎండీఏ రిసోర్స్ మొబిలైజేషన్ కోసం కొండాపూర్‌లో 17 ఎకరాలు, హకీంపేట్‌లో 8.10 ఎకరాల కేటాయింపు.

నిమ్స్ విస్తరణలో భూమి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాల కేటాయింపు.

కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణం కోసం 5 ఎకరాల కేటాయింపు.

హెచ్ఎండీఏ పరిధిలోకి నాలుగు గ్రామాలు..
హెచ్ఎండీఏ పరిధిలోకి కొత్తగా నాలుగు గ్రామాల (వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని యవాపూర్, చిట్టిగూడ, మోమిన్‌పేట మండలంలోని టేకులపల్లి, ఎన్కతల)ను చేరుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీలో రహదారుల నిర్వహణకు రూ.3145 కోట్ల (సీఆర్ఎంపీ రెండో దశ) పాలనా అనుమతులకు ఆమోదం, మంజీరా వాటర్ సప్లై పథకం కోసం రూ.722 కోట్ల పరిపాలనా అనుమతులకు పచ్చజెండా ఊపింది. దీంతోపాటు కోర్ అర్బన్ ప్రాంతంలో ప్రకటనల ద్వారా ఆదాయాన్ని రాబట్టుకునేందుకు జీహెచ్ఎంసీ ప్రతిపాదించిన నూతన ప్రకటనల పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

క్యాబినెట్ ఆమోదించిన కొత్త పోస్టుల వివరాలు..
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఇటీవల కొత్తగా 14 నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేశారు. వీటికి ఒక్కోదానికి 31 చొప్పున వివిధ క్యాటగిరీల్లో కలిపి 434 పోస్టుల మంజూరును క్యాబినెట్ ఆమోదం.

శాసనసభ సచివాలయంలో వివిధ క్యాటగిరీలకు సంబంధించి 9 కొత్త పోస్టుల మంజూరు.

పురపాలక-పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజీ బోర్డు(హెచ్ఎండబ్ల్యూఎ?సఎ?సబీ)కు 130 మేనేజర్ పోస్టుల మంజూరు. వీటిని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్



కమిషన్ ద్వారా భర్తీ చేయనున్నారు.

రాష్ట్ర ఆర్థిక శాఖ పరిధిలోని వర్క్స్ అకౌంట్స్ విభాగంలో 27 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ గ్రేడ్-2 పోస్టులను డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ గ్రేడ్-1గా అప్‌గ్రేడ్

మూడు కార్పొరేషన్లకు సమ్మతి..
తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని ప్రాంతాలను మూడు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి మంత్రివర్గం అ?ధికారిక ముద్ర వేసింది. ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వుల (జీఓ-55)కు మంత్రివర్గం సమ్మతి తెలిపింది. ఆరు జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులతో నూతన జీహెచ్ఎంసీ, మూడు జోన్లు, 15 సర్కిళ్లు, 76 వార్డులతో సైబరాబాద్, మూడు జోన్లు, 15 సర్కిళ్లు 74 వార్డులతో మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయానికి సోమవారం మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

టీవీవీపీకి డైరెక్టరేట్ హోదా..
తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ)ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కేర్ (డీఎ?సహెచ్)గా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు డీఎ?సహెచ్ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో ఇన్నాళ్లూ అటానమస్ వ్యవస్థగా ఉన్న టీవీవీపీకి ప్రభుత్వ విభాగం హోదా లభించనుంది. ఉమ్మడి రాష్ట్రంలో 1986లో అటానమస్ బాడీగా ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఏర్పడింది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ వైద్య విధాన పరిషత్‌గా పేరు మార్చారు. ప్రస్తుతం టీవీవీపీ పరిధిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటళ్లు, జిల్లా హాస్పిటళ్లు కలిపి మొత్తంగా 184 హాస్పిటళ్లు పనిచేస్తున్నాయి.

573 కొత్త పోస్టులకు ఆమోదం
రాష్ట్రంలోని వివిధ శాఖల్లో కలిపి కొత్తగా 573 పోస్టుల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరో 27 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసింది.

సీఆర్ఎంపీ ఫేజ్-2కు గ్రీన్‌సిగ్నల్!
మహానగరంలో రహదారుల నిర్మాణం, మెరుగైన నిర్వహణకు ఉద్దేశించిన సమగ్ర రహదారుల నిర్వహణ కార్యక్రమం (సీఆర్ఎంపీ) ఫేజ్-2కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.3145 కోట్లతో 1142.54 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం, నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందించారు. ఇందులో మొదటి దశలోని 744.220 కి.మీలతోపాటు.. కొత్తగా 398.32 కి.మీలను చేర్చారు. ఇక వాటర్‌బోర్డుకు రూ.1004 కోట్ల పనులకు రాష్ట్ర క్యాబినెట్ అనుమతులిచ్చింది. మంజీరా ఫేజ్-1, ఫేజ్-2ను ఆధునీకరణ చేయడానికి రూ.722కోట్ల పనులకు, గండిపేట కాండూట్ పునరుద్దరణకు రూ.282కోట్ల పనులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక







# వెండితెర.. అతిలోక సుందరి 'శ్రీదేవి'

అతిలోక సుందరి అనగానే గుర్తుకువచ్చే పేరు శ్రీదేవి (హీఅఎవజఅ). అందుకు తగ్గట్టుగానే అందం ఆమెది. బాలనటిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి, అతి తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగారు. పదహారేళ్ల వయసు రాకముందే అలనాటి సీనియర్ హీరోల సరసన నటించే స్థాయికి చేరుకున్నారు. 'మా బంగారక్క' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన ఆమె, ఆ తర్వాత కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పదహారేళ్ల వయసు' చిత్రంతో ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. ఆ సినిమాలో ఆమె పండించిన హావభావాలు, నటన ఇప్పటికీ తెలుగు సినీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతాయి.శ్రీదేవి సినీ ప్రయాణంలో ఒక ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఆమె నటదిగ్గజం ఎన్టీఆర్ తో 'బడిపంతులు' చిత్రంలో మనవరాలిగా నటించి, ఆ తర్వాత 'వేటగాడు' వంటి చిత్రాల్లో ఆయనకే జోడీగా నటించారు. ఇలా మనవరాలిగా, హీరోయిన్‌గా ఒకే హీరోతో నటించిన అరుదైన గౌరవం ఆమెకే దక్కింది. ఎన్టీఆర్-శ్రీదేవి కాంబినేషన్‌లో వచ్చిన వరుస చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాలను అందుకుని, ఆ జంటను వెండితెరపై తిరుగులేని జోడీగా నిలబెట్టాయి.తెలుగులో విజయకేతనం ఎగురవేసిన తర్వాత, శ్రీదేవి హిందీ చిత్ర పరిశ్రమపై కూడా తన ముద్ర వేశారు. తొలినాళ్లలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, 'హిమ్మత్ వాలా' చిత్రంతో బాలీవుడ్ ప్రేక్షకులను కట్టిపడేశారు. ఆ సినిమాతో మొదలైన ఆమె విజయయాత్ర ఉత్తరాదిలో ఆమెను 'లేడీ సూపర్ స్టార్'గా మార్చింది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'క్షణ క్షణం' వంటి చిత్రాల్లో తనలోని విభిన్నమైన నటిని పరిచయం చేసి నంది అవార్డును సైతం గెలుచుకున్నారు.వివాహం తర్వాత కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్న శ్రీదేవి 'ఇంగ్లిష్ వింగ్లిష్' చిత్రంతో అద్భుతమైన రీఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఆమె నటించిన 'మామ్' చిత్రం ఆమె నటనలోని పరిణతిని మరోసారి చాటిచెప్పింది. ఈ చిత్రానికి గాను ఆమెకు జాతీయ ఉత్తమ నటి అవార్డు లభించింది. భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. శివగామి వంటి కొన్ని గొప్ప పాత్రలు చేజారినప్పటికీ, ఆమె చేసిన ప్రతి పాత్రలోనూ తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. 2018 ఫిబ్రవరి 24న దురదృష్టవశాత్తు శ్రీదేవి కన్నుమూయడం భారతీయ సినీ రంగానికి తీరని లోటు. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె నటించిన చిత్రాలు, ఆ అమోఘమైన అందం ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి.

